నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

సోమవారం 6 నవంబర్ 2023
MONDAY, NOVEMBER 6, 2023 | RAJANNA SIRCILLA | పేజీలు : 12 PAGES



వేములవాడలో సిద్ధమైన యువ ఆత్మీయ సమ్మేళన వేదిక







# సిరిసిల్ల గడ్డ.. గులాబీ అడ్డా

- ఆది నుంచీ అండగా సిరిసిల్ల జిల్లా
- నాటి ఉద్యమం నుంచి నేటి దాకా బీఆర్ఎస్ వెంటే ప్రజానీకం
- అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి మరింత ఆదరణ
- ఎన్నిక ఏదైనా కారుకే బ్రహ్మరథం
- 2018లో రామన్నకు బ్రహ్మాండమైన మెజార్టీ
- తాజాగా ఎన్నికలవేళ వెల్లువెత్తుతున్న అభిమానం
- రోజురోజుకూ పెరుగుతున్న మద్దతు

.. 6లో

సిరిసిల్ల ప్రజానీకం ఆది నుంచీ గులాబీ పార్టీకి అండగా నిలుస్తున్నది. నాటి ఉద్యమం నుంచి నేటి బంగారు తెలంగాణ దాకా బీఆర్ఎస్ వెంటే నడుస్తున్నది. స్వరాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, గడపగడపకూ చేరువైన సంక్షేమాన్ని చూసి గుండెల్లో పెట్టుకుంటున్నది. ఎన్నికలు ఏవైనా కారుకే జై కొడుతూ.. సిరిసిల్ల గడ్డపై ఇతర పార్టీలకు చోటు లేదని స్పష్టమైన తీర్పునిస్తున్నది. మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబుకు వరుస విజయాలు అందిస్తూ.. మీ వెంటే మేమున్నామని చెబుతున్నది. అందులో జిల్లా రూపురేఖలను మార్చి, రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దిన మంత్రి కేటీఆర్‌కు అయితే గత ఎన్నికల్లో 89 వేల భారీ మెజార్టీనిచ్చి, రికార్డు సృష్టించింది. ఈ అసెంబ్లీ ఎన్నికల వేళ మరోసారి బీఆర్ఎస్ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించుకునేందుకు ప్రజానీకం సిద్ధమవుతున్నది. అందుకే ఎక్కడికక్కడ గులాబీ అభ్యర్థులకు మద్దతుగా తీర్మానాలు చేస్తూ మద్దతు ప్రకటిస్తున్నది.

- రాజన్న సిరిసిల్ల, నవంబర్ 5 (నమస్తే తెలంగాణ)

# యువత కోసం యువ సారథి

**నేడు వేములవాడ, ఎల్లారెడ్డిపేటలో ఆత్మీయ సమ్మేళనాలు**

- దిశానిర్దేశం చేయనున్న మంత్రి కేటీఆర్
- పాల్గొననున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్, వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య
- పూర్తయిన ఏర్పాట్లు

అసెంబ్లీ ఎన్నికల వేళ యువత కోసం యువసారథి రామన్న కదిలారు. స్వార్థ రాజకీయ నాయకుల మాయమాటలు నమ్మి యువతీ యువకులు మోసపోకుండా ఉండేందుకు దిశానిర్దేశం చేయబోతున్నారు. సోమవారం ఉదయం 11 గంటలకు వేములవాడ, మధ్యాహ్నం 2 గంటలకు ఎల్లారెడ్డిపేటలో నిర్వహించే యువ ఆత్మీయ సమ్మేళనాలకు హాజరై, వేలాదిగా తరలివచ్చే యువతకు మార్గదర్శనం చేయనున్నారు.

- రాజన్న సిరిసిల్ల, నవంబర్ 5 (నమస్తే తెలంగాణ)

## బీఆర్ఎస్‌తోనే సంక్షేమం

- రాజన్న క్షేత్రం, పట్టణాభివృద్ధే ధ్యేయం
- అర్హులందరికీ డబుల్ బెడ్రూంలు
- కారు గుర్తుకు ఓటేసి ఆశీర్వదించండి
- వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

..12లో



వేములవాడ : ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

## కాంగ్రెస్ వస్తే అంధకారమే

- అరవై ఏండ్ల పాలనలో ఏం చేయనోళ్లు.. ఇప్పుడేం చేస్తరు?
- అడ్డగోలు హామీలను నమ్మితే గోసపడుతం
- కేసీఆర్ హయాంలోనే ప్రగతి కాంతులు
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్



బోయినపల్లి : కొత్తపేటలో మాట్లాడుతున్న చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

## అందుబాటులో ఉంటా.. ఆశీర్వదించండి

- చొప్పదండి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్

.. 12లో

## అధికారం కోసమే కాంగ్రెస్ పాకులాట

.. 8లో



పెద్దలింగాపూర్ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న రాష్ట్రప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, పక్కన బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి, జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు

- బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్
- 'హస్తం'వన్నీ అబద్ధపు హామీలే..: బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి
- పెద్దలింగాపూర్‌లో ఎన్నికల ప్రచారం